స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ప్రత్యేక ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
ఫోన్ : 0861 - 2340032

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 52 26-12-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-


a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# వైఎస్ బుద్ధి ఎప్పటికీ మారదా?

**ఎలుగుబంటి సూర్యనారాయణతో చేతులు కలిపినట్లు ఆరోపణలొచ్చిన ఆరుగురు మంత్రులు, నలుగురైదుగురు ముఖ్యమైన ఐఎఎస్ అధికారులు, మంత్రుల పిఎలు, ఇతర అధికారుల మీద నిజాయితీ కూడిన విచారణ జరపడం ముఖ్యమంత్రి తక్షణం చేయవలసిన పని.**

అవినీతి బురద మడుగులో మరొకసారి మునకేసింది వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం. ఎలుగుబంటి సూర్యనారాయణ అనే చిరుద్యోగి ప్రభుత్వ ఖజానాకు కన్నంపెట్టి, వందలాది కోట్ల రూపాయలను దోచుకున్న దారుణం బయట పడితే, అందులో ప్రధాన కార్యదర్శితో సహా పలువురు ఐఎఎస్ అధికారులు, ఆరుగురు మంత్రులు భాగం పంచుకొన్నట్లు రుజువులతో సహా వెల్లడైతే, అదేమంత తప్పు కాదన్నట్లు తేలికగా తీసుకొంటున్నాడు ముఖ్యమంత్రి. ఆ పందికొక్కులను రక్షించడానికి తన రాజకీయ జీవితాన్ని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును పణంగా పెడుతున్నాడు. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఖర్చు పెట్టేటప్పుడు ఎవడో ఒక ఉద్యోగి పది రూపాయలు తింటే పెద్ద విశేషమా అని ప్రశ్నిస్తున్నాడు. తింటే తప్పేమని దబాయిస్తున్నాడు. వారం రోజులుగా నడుస్తున్న ఈ నీచమైన నాటకం, ప్రజలలో ప్రభుత్వం పట్ల తీవ్రమైన అసహ్యాన్ని, ఏహ్య భావాన్ని, ఏవగింపును కల్గిస్తున్నది.



అవినీతి అంటే వైఎస్‌రాజశేఖర్‌రెడ్డికి ఎంతో ఇష్టం. ఎంత ఇష్టమంటే, తన దగ్గరకు వచ్చే అనుచరులు, అభిమానులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు వంటి వారందరికీ "పది రూపాయలు సంపాదించుకోండయ్యా" అని సలహా ఇస్తూ వుంటారు. కార్పొరేషన్ ఛైర్మన్, పార్టీ పదవి వంటివి అడిగితే ఆయనకు చెడ్డచిరాకు. ఈ రాజకీయాలు ఎందుకయ్యా, ఏదో ఒక ఫైల్ తెచ్చుకోండి, పనిచేసి పెడతా అని మురిపెంగా కసురుకొంటూ వుంటాడు. ఏ ఎమ్మెల్యే లేదా మంత్రి ఫలానా పనిలో ప్రజల సొమ్ము తినేస్తున్నాడని ఎవరైనా తన దగ్గరకు వచ్చి చాడీలు చెప్తే, కోపగించుకొంటాడు. చేతనైతే మీరూ సంపాదించుకోండి, వాళ్ల జోలి మీకెందుకని హితవు చెప్తారు. ఈ ధోరణి వల్లనే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి విచ్చలవిడి అయిపోయింది. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్

తరువాయి 14వ పేజీలో

# నెల్లూరు లోక్‌సభకు పివి ప్రసన్నరెడ్డి!



జిల్లా రాజకీయాల మీద ఉరుములేని పిడుగుపాటు పడనున్నది. నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడానికి పివి ప్రసన్నరెడ్డిని ఒప్పించే ప్రయత్నం నడుస్తున్నది. ఊహించని వార్త ఇది. కానీ నిజం. పదేళ్లక్రితం నెల్లూరు జిల్లా రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన వారు ప్రసన్నరెడ్డి. వ్యాపార అవసరాల కోసం చాలా కాలం నుంచి నెల్లూరుకు దూరంగా వున్నాడు. గతంలో చాలాసార్లు చాలా ఎన్నికలకు ఆయన్ను ఆహ్వానించాయి రాజకీయపార్టీలు. కానీ తనకు ఆసక్తి లేదని ఆ పిలుపులన్నింటినీ సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చాడు. ఇప్పుడు కాదనలేని పరిస్థితి వచ్చినట్లు కన్పిస్తున్నది. నెల్లూరు రాజకీయాలను వదిలేసిన ప్రసన్నరెడ్డి జాతీయ రాజకీయ నేతలతో సాంగత్యం, స్నేహితం పెంచుకొన్నాడు. ఉత్తరాంచల్ పర్యటనకు వెళ్లిన రాహుల్ గాంధీ ప్రసన్నరెడ్డి ఇంట్లో మూడు రోజులు బస చేశాడంటేనే ఆయన ఢిల్లీలో పెనవేసుకొన్న బంధాలు ఎంత వున్నతస్థాయిలో వున్నాయో అర్థం చేసుకోవచ్చు.

అందువల్లనే నెల్లూరు లోక్‌సభకు పోటీచేయమని ప్రసన్నరెడ్డికి మూడు పార్టీల నుంచి ఆహ్వానం అందుతున్నది. ఏఐసిసి పెత్తనం చేసేవారు కాంగ్రెస్‌కు రమ్మని పిలిచారు. ప్రజారాజ్యం నుంచి అల్లు అరవింద్ ఫోన్ కాల్స్ వచ్చాయి. తెలుగుదేశం నుంచి కూడా ఉన్నతస్థాయిలోనే స్వాగతం లభించింది. అయితే ప్రసన్న దృష్టి తెలుగుదేశం మీద వుందని వినికిడి. థర్డ్ ఫ్రంట్ రూపకల్పనలో కీలక భూమిక పోషిస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి పలుకుబడి కూడా ప్రసన్నరెడ్డి మీద వుందని తెలుస్తున్నది.

మొత్తంమీద ప్రసన్నరెడ్డి నిర్ణయం

తరువాయి 14వ పేజీలో

ఉత్తరక్రియలు



శ్రీమతి వేమారెడ్డి రాజేశ్వరమ్మ

ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి, మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మా ఇంటి వెలుగు నా భార్య శ్రీమతి వేమారెడ్డి రాజేశ్వరమ్మ తేది 20-12-2008 శనివారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...

: కర్మక్రతువులు :

చిలువు : తేది 02-01-2009 శుక్రవారం, ఎత్తురేపు : తేది 03-01-2009 శనివారం నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, చెర్లోపాలెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భర్త : వేమారెడ్డి నిరంజన్‌రెడ్డి
కుమారులు : వేమారెడ్డి రాజేష్‌రెడ్డి, వేమారెడ్డి భరత్‌కుమార్‌రెడ్డి

మధుమేహమా? అయితే ఏంటి??




షుగర్‌వ్యాధి దేశంలో ఏ స్థాయిలో వుందో చెప్పవలసిన అవసరం లేదు. షుగర్‌వ్యాధి ఎన్నో సమస్యలు దారి తీస్తుంది. గుండె జబ్బు, కిడ్నీ సమస్య, కంటిచూపు మందగించడం, హార్ట్ స్ట్రోక్, కాళ్లు చేతులు నల్లబడడం కొన్ని ఉదాహరణలు. రక్తంలోని అధిక గ్లూకోజ్ కారణంగా రక్తనాళాలను కాపాడే Endothelium పొర దెబ్బ తింటుంది. దీని కారణంగా హానికరమైన LDL, VLDL, Triglycerides చేరి రక్తనాళాలు మంద గించి రక్తనాళాలలో Block ఏర్పడుతుంది. దీనికారణంగా గుండె, కిడ్నీ, బ్రైన్, కన్ను, కాళ్లు చేతులకు రక్తప్రసరణ తగ్గి పలు సమస్యలకు దారి తీస్తుంది. ఇలాంటి సమస్యలను అధిగమించడంలో జెరిటిన్-డిలోని సోయాప్రొటీన్ బాగా పని చేస్తుందని వైద్యులు వెల్లడిస్తున్నారు. రక్తంలోని LDL, VLDL, Triglyceridesను తగ్గించడమేకాక గుండెకు మంచిదైన HDL శాతాన్ని పెంచుతుంది. అంతేకాక జెరిటిన్-డిలో Glucosamine (కీళ్లనొప్పులు తగ్గిస్తుంది). Methylcobalamin (నరాలను పెంపొందిస్తుంది). అధిక పీచు పదార్థం మరియు అవసరమైన విటమిన్స్ మరియు మినరల్స్ ఉన్నాయి. అందుకే షుగర్ వ్యాధి ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు మందులు వాడుతూ వ్యాయామం చేస్తూ, రోజులో కనీసం ఒకసారి జెరిటిన్-డి తీసుకుంటే సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవిస్తారు. జెరిటిన్-డి జిల్లాలోని అన్ని ప్రముఖ ఫ్యాన్సీ, మెడికల్ షాపుల్లో లభిస్తుంది.

నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్:
సాయిరాం మెడికల్ ఏజన్సీస్, 2328141.
ఐశ్వర్య ఎంటర్‌ప్రైజస్, 93471 00096.

ADVT

# జిల్లాలో అల్లరౌతున్న కాంగ్రెస్ టిక్కెట్ల ఆశలు!

జిల్లాలో కాంగ్రెస్ టిక్కెట్ల వ్యవహారం వివాదాలకు దారితీస్తున్నది. వీధి స్థాయి లడాయికి దిగజారుతున్నది. సర్వేపల్లి, కోవూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు తదితర స్థానాలన్నింటిలో రగడ ముదిరిపాకాన పడుతున్నది. వున్న లుకలుకలు చాలవన్నట్లు కొత్త ముఖాలను తెరమీదకు తెస్తున్నారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కోట్లు కూడబెట్టినట్లు చెప్పున్న హజరత్ నాయుడు అనే కావలివాసికి ఉదయగిరి టిక్కెట్ ఇమ్మని సిఫార్సు చేస్తున్నాడట ఎమ్మెల్యే మేకపాటి శేఖర్‌రెడ్డి. తన సీటును త్యాగం చేయడానికి ఆయన సిద్ధపడటానికి కారణం, తనకు ఆత్మకూరు మీద ఆశ వుండడం. అయితే ఆత్మకూరు తనకే కావాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టుబడుతున్నాడు. గత రెండేళ్లుగా ఈ నియోజకవర్గాన్ని తాను పెంచి పోషిస్తున్నది అందుకే అన్నది ఆయన వాదన. అయితే గోవర్ధన్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రమోషన్ ఇవ్వడానికి ఆనం సోదరులు సిద్ధంగా లేరు. ఆయన ఆశల మీద నీళ్లు చిలకరించడం కోసం డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావును పురికొల్పుతున్నారు. ఆస్పత్రుల నిర్వహణలో క్షణం తీరికలేకుండా గడిపే భాస్కర్‌రావు అందుకు ఇష్టపడకపోతే ఆయన సతీమణిని ముగ్గులోకి దించాలని రామనారాయణరెడ్డి ఆలోచన. మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి కుమార్తె అయిన ఆమె అభ్యర్థిని అయితే, అటు కమ్మ, ఇటు రెడ్డికులాలు రెండింటిని ఆకర్షించవచ్చుని ఆలోచన. మరొకప్రక్క బెంగుళూరు రియల్ ఎస్టేట్‌లో కుబేరుడుగా ఎదిగిన రాపూరు తాలూకా తనంచర్ల వాసి మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేరు కూడా ప్రతిపాదిస్తున్నాడు.

కావలి విషయంలో తనకు సీటు ఖరారైపోయిందనే సంతోషంలో వున్నాడు అల్లూరు ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి. ఈ ప్రచారం మాగుంట

> చెట్టు మీద కూర్చొని
> ఆ కొమ్మనే నరుక్కొనే
> వెర్రితనంతో
> వ్యవహరిస్తున్నారు
> జిల్లా కాంగ్రెస్ నేతలు.

పార్వతమ్మను కలతపెడుతున్నది. కావలి వదలుకోవడానికి ఆమె ఎంత మాత్రం ఇష్టపడడం లేదు. ముఖ్యమంత్రితో ముఖాముఖి తేల్చుకోవాలన్నంత కోపంలో వున్నారు.

కోవూరు సీటును అగుడు పట్టిందారు అందరూ కలసి. అక్కడి ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని బిత్తర పెట్టి, పక్కకు తప్పిస్తే, తను తీసుకొనే సర్వేపల్లికి బదులుగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని అక్కడకు బదలీ చేయాలన్నది రామనారాయణరెడ్డి ఆంతరంగిక ఉద్దేశం. అయితే అందుకు ప్రభాకర్‌రెడ్డి ఎంత మాత్రం సిద్ధంగా లేరు. సర్వేపల్లిని తనకు కాకుండా చేసే ఏ ప్రయత్నాన్నీ సహించే స్థితిలో లేరాయన. ప్రభాకర్‌రెడ్డి రాజకీయ ప్రాబల్యం తెలిసిన సంగతే. ఒకటికి ఆరు నియోజకవర్గాలలో అనుచరగణం, బంధుజనం, అభిమాన బలగం వున్న నాయకుడు. అటువంటి వాడిని కూడా టిక్కెట్ల విషయంలో అయోమయంలో పెట్టి వినోదిస్తున్నారంటే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విషయంలో ఎంత అస్తవ్యస్తంగా వుండేది అర్థం చేసుకోవచ్చు. చెట్టు మీద కూర్చొని ఆ కొమ్మనే నరుక్కొనే వెర్రితనంతో వ్యవహారం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల తర్వాత కానీ ఆ తప్పుకు తాము చెల్లించే మూల్యం ఏమిటో తెలిసివచ్చేట్లు లేదు వారికి.










# సెంట్రల్ జైలులో డబ్బున్న ఖైదీల జల్సా!

నెల్లూరు సెంట్రల్ జైలులో డబ్బున్న ఖైదీలు చట్టాన్ని తమ చుట్టం చేసుకొని రాజభోగాలు అనుభవిస్తున్నారు. జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలలో కొందరికి డబ్బుతో పాటు అధికార పార్టీ రాజకీయ నేతల అండదండలున్నాయి. వీరు జైలు అధికారులను డబ్బుతో లోబరచుకొని ప్రతి నెలా అనారోగ్యం సాకుతో చికిత్స కోసం హైదరాబాద్ వెళ్తున్నారు. అక్కడ నాలుగు రోజులపాటు కుటుంబసభ్యులతో గడిపి తిరిగి వస్తున్నారు. నెల్లూరు జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఆరోగ్యం సరిలేకుంటే నెల్లూరు పెద్దాసుపత్రి, తిరుపతి స్విమ్స్, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవచ్చు. జైలు దుస్తులతో ఎస్కార్ట్‌తో వెళ్లాల్సిన ఖైదీలు రైల్వేస్టేషన్ సమీపంలోని హోటల్‌లో దుస్తులు మార్చుకొని రైళ్లు ఎక్కుతున్నారు. ఇటీవల ఈవిధంగా హైదరాబాద్ వెళ్లిన ఖైదీ ప్రత్యేక బోగీలో తన దగ్గర బంధువు మరో మహిళతో కలసి వెళ్లాడట. అతని వెంట వెళ్లిన ఎస్కార్ట్ సిబ్బంది వేరే బోగీల్లో వున్నారంటే జైలు పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఈ ఖైదీ నాలుగు రోజులపాటు హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బసచేసి వచ్చినట్లు తెలిసింది. మరో డబ్బున్న

**సూపరింటెండెంట్‌ను సంతృప్తిపరిస్తే అన్నీ సమకూరుతాయి.**

ఖైదీ నగరంలో తన కిష్టమైన చోట వేళాపాళా లేకుండా దర్శనమిస్తున్నాడు. ఇతను ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి ఎస్కార్ట్ పోలీసులే స్కూటర్లపై తరలిస్తుండడం పలువురు నెల్లూరీయులు చూసి ముక్కున వేలేసుకొంటున్నారు. ప్రసాద్‌రావు జైలు సూపరింటెండెంట్‌గా వచ్చినప్పటి నుంచే ఇటువంటి సంఘటనలు పెద్దపెరిగి పోయినట్లు చెబుతున్నారు. ఆయనకు క్రైమ్ శాఖలో గట్టి పట్టుండడం వల్ల ఆయన ఏది చేసినా అది చెల్లిపోతుంది.

### పెరుగుతున్న కంటి జబ్బులు!

నిరక్షరాస్యత, పోషకాహార లోపం, అవగాహన లేమి కారణంగా దృష్టిలోపంతో బాధపడుతున్న వారి సంఖ్య జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే జిల్లాలోని 27 లక్షల మంది జనాభాలో 13వేల మంది పూర్తి అంధత్వంతో బాధపడుతున్నారు. 46వేల మంది నల్లగుడ్డు దెబ్బతిన్నవారున్నారు. 810 మంది నీటికాసుల వ్యాధితో సతమతమవుతున్నారు. 18వేల మంది అంధ బాలలు, ఆరువేల మంది డయాబెటిక్

తరువ 14వ పేజీలో



నెల్లూరు నగర శివార్లలో పొగమంచు కప్పేసిన దృశ్యం.

# నెల్లూరును కప్పిన మంచు దుప్పటి!

నెల్లూరు నగరాన్ని గతవారం రోజులుగా పొగమంచు కప్పేస్తుంది. రాత్రి తొమ్మిది గంటల నుంచే పడుతున్న పొగమంచు తెల్లవారుజామున వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారుతుంది. పొగమంచు కారణంగా ప్రొద్దుటే పనులకు పోయేవారు, చిన్న చిన్న వ్యాపారులు, జాగింగ్‌కు వెళ్లే వారికి ఇబ్బందిగా వుంది. పొగమంచు

**సతమతమవుతున్న జనం**

వల్ల అధిక సంఖ్యలో ప్రజలు జలుబు, జ్వరాల బారిన పడుతుండగా, అస్థమా వ్యాధిగ్రస్తులు ఊపిరాడక సతమతమవుతున్నారు. పొగమంచు జనవరి నెలలో కనిపించేది. ప్రస్తుతం డిశంబరు చివరి వారాల్లోనే సాక్షాత్కరిస్తుంది. జనవరి నెలాఖరు వరకు జనం చీకటి పడక ముందు, సూర్యుడు కాస్త పైకొచ్చాక బయట కొచ్చి పనులు చేసుకొనేలా ప్రణాళిక రూపొందించుకోవడం ఉత్తమం.

### దుకాణాలపై హోంగార్డు దాదాగిరి!

నెల్లూరు ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ సెంటర్లలో రోడ్డు ప్రక్కన సాయంత్రాలు పెట్టుకొనే చికెన్ పకోడ, టిఫిన్ దుకాణాలపై ఓ హోమ్‌గార్డు దాదాగిరి చేస్తున్నాడు. ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహాముదుర్లు కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్నా ఈ చిన్న హోమ్‌గార్డును వాళ్ల వసూళ్లకు నియమించుకొన్నట్లు తెలిసింది. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో మోటారు సైకిల్‌పై బయలుదేరే ఈ హోమ్‌గార్డు మద్రాస్ బస్టాండ్, జడ్పీ ఆఫీసు సెంటర్, విఆర్‌సి, రామలింగాపురం సెంటర్లలోని ఒక్కో బండి దగ్గర వారికి జరిగే

తరువ 14వ పేజీలో






# ఇంతనాసిరకంగా నిర్మిస్తారా?

జిల్లాలో క్రొత్తగా నిర్మిస్తున్న పాఠశాలలు, ఆస్పత్రుల భవనాల నిర్మాణాల్లో నాణ్యత లేదని, నాసిరకం మెటీరియల్ వాడుతున్నారని పలు సందర్భాలలో రుజువైంది. స్థానిక ప్రజలు ఇలాంటి వాటి గురించి అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినా కొందరు అధికార్ల అవినీతి కారణంగా కాంట్రాక్టర్లు జేబులు నింపుకొంటూ ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారనేందుకు పొదలకూరు ప్రాథమిక వైద్యకేంద్రం ఉదాహరణ. దీనిని నిర్మించి ఎనిమిదేళ్లు కూడా కాకపోయినా అప్పుడే శిథిలావస్థకు చేరుకొనింది. భవనం పగుళ్లు ఇవ్వడం శ్లాబ్ పెచ్చులూడడం లాంటివి కన్పడుతున్నాయి. వర్షం వస్తే అంతా ఉరుపే. జిల్లాలో పర్యటించిన శాసనసభ అంచనాల కమిటీ సైతం ఈ బిల్డింగ్ పరిస్థితి చూసి విస్తుపోయింది. ఇది నిర్మించి ఎనిమిది సంవత్సరాలు కూడా కాలేదని తెలుసుకొన్న బృందం ఆశ్చర్యపోయింది. ఇంత అధ్వాన్నంగా ఈ భవనాన్ని నిర్మించడం ఏమిటి... అంటూ శాసనసభ బడ్జెట్ అంచనాల కమిటీ ఛైర్మన్ బూర్లగడ్డ వేదవ్యాస్ అక్కడి అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఆస్పత్రి అంతా కలియతిరిగి సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సేవలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణం ఈ ఆస్పత్రి భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పొదలకూరు పిహెచ్‌సి నిర్మాణంపై శాసనసభా కమిటీ పెదవి విరుపు**

### నాసిరకంగా రోడ్లపనులు!

వర్షాకాలంలో రోడ్డు నిర్మాణ పనులు చేయకూడదన్న నిబంధనను ప్రక్కనబెట్టి తోటపల్లిగూడూరు మండలంలో చేస్తున్న రోడ్డుపనులు పరమనాసిరకంగా వుంటున్నాయి. మండలంలోని వరకవిపూడి, ఈదూరు, మాచర్లవారిపాళెం గ్రామాల రోడ్ల ప్యాచింగ్ పనులు 56లక్షల రూపాయలతో, మండపం రోడ్డు నిర్మాణపనులు 46లక్షలతో ఆర్‌అండ్‌బి అధికారులు చేపట్టారు. అంచనాలు ఎక్కువ, పని తక్కువ అని విమర్శలు ఎదుర్కొంటున్న రోడ్డుపనులు నాసిరకంగా వుంటున్నాయి. యాత్రికులు, అధికసంఖ్యలో వాహనాలు తిరుగాడే కాటేపల్లి రోడ్డు మాట అధికారులు మరిచారు. మండలంలో దాదాపు కోటిరూపాయల పనులు జరుగుతున్నపుడు నాణ్యతాప్రమాణాలను పాటించాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోకుండా గాలికి వదిలేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా కొడవలూరు-ఊటూకూరు రోడ్డు నిర్మాణ పనులకు తొమ్మిదిలక్షలు మంజూరైంది. గోధుమ రంగులో వున్న కంకర వాడుతుండడంతో ప్రజలు విస్తుపోతున్నారు.

# ఆత్మకూరులో తెలుగు తమ్ముళ్ల ఆనందం

ఆత్మకూరు స్వతంత్ర ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తనదైన శైలిలో రాజకీయాలు నెరపుతూ ఎందులోనూ రాజీపడని వ్యక్తిగా పేరొందిన కొమ్మి చేరిక ఇటీవల కాలం వరకు నాయకులు లేక, దిక్కుమొక్కు లేక నీరసపడి వుండిన దేశం కార్యకర్తలకు నూతనోత్తేజాన్ని కల్గించింది. ఇటు తెలుగుదేశంతోపాటు అటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషపడుతున్నాయని చెప్పకతప్పదు. నియోజకవర్గంలో కొమ్మి అనుచరులందరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులుగా వున్నారు. తన వ్యతిరేక వర్గీయులైన కాంగ్రెస్ వారిని గడిచిన పదిహేనేళ్లుగా అణచి వేసేందుకు శాయశక్తులా ప్రయత్నాలు చేశారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరి అభ్యర్థి అయినా తమ పరిస్థితి మందు నుయ్యి వెనక గొయ్యిలా అవుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు హడలిపోయారు. ఎట్టకేలకు లక్ష్మయ్యనాయుడు కథ సుఖాంతమై టిడిపిలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ వారు ఊపిరిపీల్చుకొన్నారు. కొమ్మి చేరికతో ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నియోజక వర్గంలో ఆనం, మేకపాటి వర్గాల్లో ఒకరు రానున్న ఎన్నికల్లో అభ్యర్థి కావచ్చనేది విస్తృతంగా ప్రచారంలో వుంది. గతంలో కొమ్మికి ప్రత్యర్థిగా వున్న కాంగ్రెస్ నేత డాక్టర్ సుందరరామిరెడ్డి మృదుస్వభావి కావడంతో కొమ్మి పని జోరుగా వుండింది. ఇప్పుడు మేకపాటి, ఆనం వారు ఇక్కడ నుంచి పోటీ చేసేటట్లయితే కొమ్మి ఆటలు సాగవనేది కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం. ఆత్మకూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఎలా వుంటాయో వేచి చూడాల్సిందే.

**కొమ్మి చేరికతో నూతనోత్తేజం!**

### జనం మెచ్చిన మర్రిపాడు తహశీల్దార్

ప్రభుత్వ ఉద్యోగులంటే జనంలో పలుచనైపోయిన నేటికాలంలో నిత్యం ప్రజలతో మమేకమవుతూ, మంచి అధికారిగా పేరు గడించాడు మర్రిపాడు తహశీల్దార్ పొట్లూరి సుబ్రమణ్యం. ఆరు నెలల క్రిందట తహశీల్దార్‌గా విధుల్లో చేరిన ఆయన తన మంచితనం, విధినిర్వహణతో మండల ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడమే కాకుండా స్వతహాగా సాహితీవేత్త కావడంతో ప్రజలు, ఉద్యోగులువడే బాధలు స్వయంగా చూసి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుండడంతో జ్యోతిరావుపూలే అవార్డుకు ఎంపికయ్యారు. బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పూలే పేరిట అవార్డు ఇవ్వదలచిన ప్రభుత్వం వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన పదిమందికి ఇచ్చేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆరంబాకం చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ తహశీల్దార్ సుబ్రమణ్యం సాహిత్యంలో చేసిన సేవలకుగాను అవార్డుకు ఎంపిక చేసి, ఇటీవల నెల్లూరు మినీబైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన పూలే విగ్రహావిష్కరణ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అటు సాహితీపరంగా, ఇటు ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపెడుతున్న సుబ్రమణ్యం అభినందనీయుడు.

# బుచ్చి ఖజానాలో పెచ్చుపెరిగిన అవినీతి!

బుచ్చిరెడ్డిపాళెంలో గల ఖజానా కార్యాలయంలో అవినీతి పెచ్చుమీరింది. ప్రతిపనికి ఒక రేటు పెట్టి జలగల్లామారి అందినంత దోచుకతినడంలో ఒకరిని మించిన ఘనులయ్యారు కార్యాలయ సిబ్బంది. ఈ కార్యాలయం పరిధిలో బుచ్చి, దగదర్తి, సంగం మండలాలు వస్తాయి. ఈ సబ్‌ట్రెజరీ ఆఫీస్‌లో ఎస్‌టిఓతోపాటు ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఒక జూనియర్ అసిస్టెంటు, ఇద్దరు అటెండర్లు పనిచేస్తున్నారు. పై మండలాలకు సంబంధించి విద్య, వైద్యం, ఐసిడిఎస్, ఇరిగేషన్, పంచాయితీరాజ్, హాస్టళ్లు తదితర శాఖల పనులకు బిల్లులు, ఉద్యోగుల జీతాలు, ఇంక్రిమెంట్లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్లకు సంబంధించిన పనులు జరుగుతుంటాయి. ఈ శాఖల పనులు చేసేందుకు ఒక్కోరేటు నిర్ణయించి వున్నారు ఖజానా సిబ్బంది. ఉద్యోగుల జీతాల బిల్లులకు తప్ప, మిగతా బిల్లులకు ఒకరేటు, వైద్య, హాస్టల్, ఐసిడిఎస్‌కు చెందిన బిల్లులకు మరొక రేటు వసూలు చేస్తున్నారు. ఈ మూడుశాఖల బిల్లుల్లో ఎక్కువ భాగం తప్పుడు బిల్లులు కావడంతో వాటికి అధిక మొత్తంలో పర్సంటేజీలు దండుకొంటున్నారట. కార్యాలయంలో పని చేసే సిబ్బందిలో ఒక ఉద్యోగి పని ఇదేనట. వచ్చిన వారి దగ్గర ఆయా మొత్తాలు వసూలు చేసి, సీటు సీటుకి వారికి రావాల్సిన దామాషా ప్రకారం పంపకాలు చేస్తాడట. ఇటీవల బుచ్చి ఐసిడిఎస్ కార్యాలయంపై ఎసిబి దాడి జరిగినపుడు, ఆశాఖకు చెందిన ఉద్యోగి ఒకరు ఆ సమయంలో ట్రెజరీ ఆఫీసులో వుండగా, విషయం తెలుసుకొన్న అధికారులు ఎక్కడ ఎసిబివారు తమ కార్యాలయానికి ఆ ఉద్యోగి కోసం వస్తారేమో, తమ బ్రతుకులు బట్టబయలు అవుతాయని భయపడిపోయి ఉద్యోగిని బయటకు పంపివేశారట. వీరు చివరకు పెన్షనర్లకు ఇచ్చే లైఫ్ సర్టిఫికేట్లకు 50 రూపాయల నుంచి వందరూపాయలు వరకు వదలకుండా దండుకొంటున్నారంటే ఎంతగా దిగజారిపోయారో అర్థం చేసుకోవచ్చు. ఎసిబి అధికారులు ఒకసారి బుచ్చి ట్రెజరీ అవినీతిపై దృష్టి పెడితే అవినీతి చేపల బండారం బట్టబయలవుతుంది.

**పైసలిస్తేనే పనులు**

### తోటపల్లిగూడూరులో ఎర్రచందనం!

ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఫారెస్టు అధికారులు పదేపదే ప్రకటిస్తున్నా ఆచరణలో విఫలమవుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా యదేచ్ఛగా చందనం దుంగల అక్రమ రవాణా జరుగుతూనే వుందనడానికి తోటపల్లి

తరువ 14వ పేజీలో

# పరవశించిన పక్షుల ప్రేమికులు!

నేలపట్టులోని పక్షుల అభయారణ్యంలో గల వలస పక్షులను చూసి పక్షుల ప్రేమికులు పరవశించిపోయారు. హైదరాబాద్‌కు చెందిన బర్డ్ వాచర్స్ సొసైటీ సభ్యులు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. సొసైటీ ఆర్గనైజర్ ఎం.షఫాతోవుల్లా ఆధ్వర్యంలో 21మంది సభ్యులు పక్షుల అభయారణ్యంలోని పలురకాల పక్షులు, విదేశాల నుంచి వలస వచ్చిన పక్షులను చూసి కేరింతలు కొట్టారు. నేలపట్టులోగల గూడబాతులు వీరిని అమితంగా ఆకట్టుకొన్నాయి. వీటితోపాటు నత్తగుల్ల కొంగలు, సీటికాకులు, స్వాతి కొంగలపై వీరు పరిశోధనలు చేశారు. పక్షుల వలస విశేషాలు, వాటి జీవన వైవిద్యాలను అటవీశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. గుడ్లపై పొదుగుతున్న గూడ బాతులు, పిల్లలకు మేత పెడుతున్న నత్తగుల్ల కొంగలను చూసి ఆనందపరవశులైన పక్షుల ప్రేమికులు ఆ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించేందుకు పోటీపడ్డారు. 450 మంది సభ్యులుగల తమ సొసైటీ మూడు నెలలకు ఒకసారి పలురకాల పక్షిజాతులపై పరిశోధనలు చేసేందుకు పలు ప్రాంతాలలో పర్యటిస్తామని ఆర్గనైజర్ షఫాతోవుల్లా చెప్పాడు. రాష్ట్రంలో పలు పక్షుల కేంద్రాలు వున్నా నేలపట్టులో వున్నటువంటి కేంద్రాన్ని, ఇక్కడి పక్షులను మరెక్కడా చూడలేదని సంతోషం వ్యక్తం చేశారు. పక్షుల ప్రేమికుల రాకతో సందడి నెలకొనింది. వీరిని చూసేందుకు స్థానికులధికసంఖ్యలో గుమికూడారు.

**నేలపట్టుపై ప్రశంసల జల్లులు**

నూతన సంవత్సర శుభాకాంక్షలు - 2009

Mayuri Restaurant
MULTICUISINE
Pogathota, Nelloe.
☎ 2329601, 2349679
• INDIAN • CHINESE
• TANDOOR • MEALS
• NELLORE DUM BIRIYANIES
• ICE-CREAMS
Carry Home
For HOME DELIVERY
CALL- 2336889
We undertake OUT-DOOR CATERING

Venkataramana Vilas
Padmavathi Fast Foods
High Quality Pure Vegetarian
TIFFIN, COFFEE, MEALS, ICE-CREAMS & COOL DRINKS
POGATHOTA, NELLORE. ☎ 2328659, 2349677

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - ఇందిర క్రాంతి పథం

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

**లక్ష్యం** : ఇందిరా క్రాంతి పథం ప్రాథమిక లక్ష్యం గ్రామీణ పేదలు, నిరుపేదలలో దాగియున్న శక్తి సామర్థ్యాలను వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా వెలికి తీసి వారి సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుటకు వారికి వివిధ జీవనోపాదులను అందించుటకు వారి కాళ్లపై వారు నిలబడేటట్లు చేయడం.

**వ్యవస్థలు** : నెల్లూరు జిల్లాలో 26167 స్వయం సహాయక సంఘాలు, 1325 గ్రామ సమాఖ్యలు (సంఘబంధం), 46 మండల సమాఖ్యలు (సంఘమిత్ర) లతో నెల్లూరుజిల్లా సమాఖ్య (సంఘరక్ష) ఏర్పాటు చేయడం జరిగింది.

## 2007 - 08 వరకు అభివృద్ధి కార్యక్రమాలు

**1. స్వయం, సహాయక సంఘాలకు - బ్యాంకు ఋణములు :**

2007 - 08 సంవత్సరమునకు గాను స్వయం సహాయక సంఘాలకు 256 కోట్ల రూపాయలు ఋణం పావలా వడ్డీకి మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 371 కోట్లు లక్ష్యంగా నిర్ణయించబడినది.

**2. పావలా వడ్డీ :**

స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా ఋణం తీసుకొని సక్రమంగా తిరిగి చెల్లించిన సంఘాలకు వారు బ్యాంకుకు చెల్లించిన వడ్డీలో 25పైసలు పోను మిగిలిన వడ్డీ 2008 - 09 ఆర్థిక సంవత్సరమునకు38798 గ్రూపులకు రూ.1550.17 పావలా వడ్డీ మంజూరు కొరకు నిర్దేశింపబడినది.

**3. పింఛనుల - పంపిణీ పథకం :**

జిల్లాలో 229361 పింఛనుదారులకు నెలకు రూ.200/- చొప్పున ప్రతి నెల సుమారు 4.60 కోట్ల రూపాయలు ఆయా గ్రామాలలోని సంఘ బంధముల ద్వారా ప్రతి నెల ఒకటవ తేదిన పంపిణీ చేయడం జరుగుచున్నది. వికలాంగులకు రూ.500/- చొప్పున 1.12.08తేది నుంచి చెల్లింపబడుచున్నది.

**4. పాల శీతలీకరణ కేంద్రాలు :**

స్వయం సహాయక సంఘాల సభ్యుల చేత పాల ఉత్పత్తి మరియు మార్కెటింగ్ కొరకు సంస్థాగత మౌళిక సదుపాయాలు ఏర్పాటు వలన ప్రతి రోజు 50వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా నిర్ణయించడమైనది. ఈ పథకం ద్వారా బల్క్ మిల్క్ కూలింగు యూనిట్లకు 2008 - 09 సంవత్సరమునకు 10 మండలాలను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో పొదలకూరు, దక్కిలి, వెంకటాచలం కేంద్రాలు పని చేస్తున్నాయి. త్వరలో ఉదయగిరి, మనుబోలు, అల్లూరు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి.

**5. రాజీవ్ ఉద్యోగశ్రీ (ఇ.జి.యం.యం) పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన :**

ఈ సంవత్సరంలో ఇప్పటివరకు సెక్యూరిటీ గార్డులుగా, నిర్మాణ రంగంలో, చిల్లర వ్యాపారం, వస్త్ర పరిశ్రమ రంగాలలో 3182 మందికి ఉద్యోగం కల్పించడం జరిగింది. దేశ విదేశాలకు చెందిన ప్రఖ్యాత కంపెనీలైన ఐ.కె.పి. ల్యాబ్స్ గ్రూప్ 4 సర్వీసులు, మాస్ హోల్డింగ్స్ శ్రీలంక, స్టాలియన్ గార్మెంట్స్ - తిరుపూరు, అపాచి - తడ, హెచ్.డి.ఎఫ్.సి., ఎ.డి.ఫ్.సి.లు గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. ఈ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 8354 మంది ఉద్యోగాలు పొందినారు.

**6. ఇందిర జీవిత బీమా పథకం (ఆమ్ ఆద్మీ బీమా యోజన) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2008 నుండి భూమిలేని వ్యవసాయ కూలీలు ఇందిర జీవిత బీమా పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. దీని క్రింద రూ.200/- ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి.

**7. యానాది అభివృద్ధి ప్రణాళిక :**

కడప, చిత్తూరుజిల్లా సరిహద్దులో గల మండలాల్లో (వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి, సైదాపురం, రాపూరు, ఉదయగిరి, మర్రిపాడు, సీతారాంపురం) నివసిస్తున్న యానాదుల అభివృద్ధి కోసం ప్రత్యేక సమాఖ్య ఏర్పాటు చేసి వారి అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు జరుపబడుచున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.13 లక్షలు కేటాయింపబడినది.

**8. భూమి కొనుగోలు పథకం :**

ఈ పథకంలో 2005-08 సంవత్సరాలకు గాను రూ.37835306/- లకు 356.28 ఎకరాలు కొనుగోలు చేసి 4016 ఎస్‌సిలకు మరియు 65ఎస్‌టి లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.

**9. యన్.పి.యమ్ (పురుగు మందులేని వ్యవసాయం) :**

2008-09 సంవత్సరమునకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని 11 మండలములలో 45.180 ఎకరాలలో 34,132 మంది రైతులతో పురుగు మందులులేని వ్యవసాయ కార్యక్రమం అమలు చేయుటకు ప్రణాళిక రూపొందించడమైనది.

**10. గ్రామ నిర్మితి కేంద్రాలు :**

గ్రామ నిర్మిత కేంద్రాలలో ఉపాధి కల్పన క్రింద ప్రత్యక్షంగా 736 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుంది. పరోక్షంగా 12642 మంది లబ్ధిదారులకు సహాయపడుతుంది.



శ్రీ బి.ఎల్.చెన్నకేశవరావు
ప్రాజెక్టు డైరెక్టర్,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



శ్రీ కె.రాంగోపాల్ ఐ.ఎ.ఎస్.,
కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.




నామమాత్రమైన నెల్లూరు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం.

# మైనార్టీల దరిచేరని పథకాలు

మైనార్టీ సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరి చేరడం లేదు. ఈ పథకాలకు తగినంత ప్రచారం లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. నిరక్షరాస్యత, కుటుంబ నియంత్రణ పాటించక పోవడానికి తోడుగా పేదరికం వల్ల మైనార్టీలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం పలు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టింది. సంవత్సరాదాయం తక్కువగా వున్న మైనార్టీల పిల్లలకు ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇస్తుందన్న విషయం చాలా మందికి తెలియదు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్యాలయం ద్వారా విడుదలయ్యే రుణాలు, డిఆర్‌డిఏ, ఎన్ఆర్‌వై, పిఎంఆర్‌వై తదితర పథకాల నుంచి పది శాతం మొత్తాన్ని ప్రభుత్వం మైనార్టీలకు కేటాయిస్తుంది. వితంతు మహిళలకు ఉపాధి హామీ పథకాలున్నాయి. అయితే ఇవన్నీ అధికార పార్టీకి చెందిన నోరుగల నగర శాసనసభ్యుని అండతో ఆయన అనుచరులు, తమ అనుచరులకు పంచేస్తున్నారు. క్లాస్ 3, 4 కేటగిరి వుద్యోగాల్లో పదికి మించి భర్తీ చేసే సమయంలో మైనార్టీ వర్గానికి చెందిన అధికారిని సభ్యుడిగా నియమించి ఇంటర్వ్యూలలో ఆ వర్గానికి చెందిన వారెవరైనా వుంటే న్యాయం చేయాలి. కానీ ఇప్పటివరకు పది మంది మైనార్టీలు కూడా ఈవిధంగా వుద్యోగాలు పొందలేదు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కోర్సులు, ఉపాధ్యాయ శిక్షణా సంస్థల్లో మైనార్టీ విద్యార్థులకు వున్న ప్రత్యేక కేటాయింపులను ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ యేడాది అధికారులు పిలిచి మరీ భర్తీ చేశారు. షాదీమంజిళ్లు నిర్మించుకొనేం

**నగర ఎమ్మెల్యే అనుచరులే అన్నీ పంచుకొంటున్నారు.**

తరువాయి 14వ పేజీలో

# 36 నెలల్లో విమానాశ్రయం!

## మంత్రి రామనారాయణ వెల్లడి...

నెల్లూరు ప్రజలకు ఎప్పటి నుంచో విమానాశ్రయంపై ఎడతెగని మోజు. ఆ మోజును ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీర్చేస్తున్నారు. విమానాశ్రయం అక్కడా, ఇక్కడా అన్న సంశయాలకు చెల్లుచెబుతూ దగదర్తిలో విమానాశ్రయానికి ముఖ్యమంత్రి జనవరి నెలలో శంకుస్థాపన చేస్తారని సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. 19వ తేది కలక్టరేట్‌లో విలేకరులతో మంత్రి మాట్లాడుతూ ఈ విమానాశ్రయ నిర్మాణ పనులను ఎఆర్ ఎయిర్‌పోర్టు కంపెనీకి అప్పగించామని, 36 మాసాల్లో దీన్ని పూర్తి చేస్తారని వివరించారు. ఈ విమానాశ్రయ నిర్మాణానికి 2,272 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. దీనిలో 292.25 ఎకరాల పట్టాభూమి, 374.54 ఎకరాల అటవీ భూమి, 435.31 ఎకరాల ప్రభుత్వ భూమి, 479.37 ఎకరాల కో ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ భూమి, 243.28 ఎకరాల డికెటి భూమి, చిన్న చెరువుకుంటకు సంబంధించి 23 ఎకరాలు, 224.20 ఎకరాల పోరంబోకు భూమి వుందన్నారు. పట్టాభూమి కల్గిన వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. చెప్పినట్లుగానే 36 నెలల్లో విమానాశ్రయం నిర్మిస్తే చరిత్ర సృష్టించినట్లే.

## మతప్రచారంపై అలజడి

నగరంలోని విద్యాసంస్థల్లో మత ప్రచారంపై మరోమారు అలజడి రేగింది. గతంలో డికెడబ్ల్యు కళాశాలలోని హాస్టళ్లలో మతప్రచారం జరుగుతున్నదని, విద్యార్థులను బలవంతంగా మత మార్పిడి చేయిస్తున్నారని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం, అధికారులు విచారణ జరపడం తెలిసిందే. తిరిగి చాలాకాలం తర్వాత సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మత ప్రచారంపై రగడ జరిగింది.



తరువాయి 14వ పేజీలో

జై తెలుగుదేశం

జైజై తెలుగుదేశం



స్వర్గీయ యన్.టి. రామారావు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు



శ్రీ నందమూరి బాలకృష్ణ



వంటేరు వేణుగోపాలరెడ్డి గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు

ఇంజనీరింగ్ లో గోల్డ్ మెడలిస్ట్
అసెంబ్లీ స్పోర్ట్స్‌లో హ్యాట్రిక్ ఛాంపియన్
పారిశ్రామిక రంగంలో జాతీయ అవార్డు
రాజకీయరంగంలో మచ్చలేని నాయకుడు
మా వంటేరు వేణుగోపాలరెడ్డి గారికి
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు

వంటేరు యువసేన
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

# పెద్దాస్పత్రిలో పరిస్థితులు ఘోరం!




ఎవరైనా విఐపిలు, ప్రజాప్రతినిధులు ఆకస్మిక తనిఖీలకు వస్తున్నారని తెలిస్తే ఏ సంస్థ అయినా, అధికారులైనా ముందు జాగ్రత్త పడి కార్యాలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తుంటారు. ఆస్పత్రులలో కూడా ఇదే తీరు. శాసనసభ బడ్జెట్ అంచనాల కమిటీ సభ్యులు బూర్లగడ్డ వేదవ్యాస్ అధ్యక్షతన జిల్లాలో పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ బృందం పనిలో పనిగా 20వ తేది పెద్దాసుపత్రికి వెళ్లింది. అక్కడి అపరిశుభ్ర వాతావరణం, రోగులు పడుతున్న అవస్థలు చూసి విస్తుపోయారు. జనరల్ వార్డుకు వెళ్లిన వీరికి చిరిగిపోయిన బెడ్లు, దుప్పట్లు లేకుండా, ఈగలు, రక్తపు మరకలతో అపరిశుభ్రంగా, దుర్గంధం వెదజల్లుతుండడంతో పట్టరాని ఆగ్రహం వచ్చి అక్కడే వున్న వైద్యాధికారి చెన్నయ్యపై మండి పడ్డారు. చిరిగిపోయిన పరుపులను మార్చడం, దుప్పట్లు వేయడం కూడా చేయలేరా? రక్తపు మరకలు పడివుంటే ఇలా వదిలేస్తారా?? ఇదా ఆసుపత్రి పరిశుభ్రత అంటూ ప్రశ్నించిన సభ్యులు అటు నుంచి బర్నింగ్ వార్డ్‌కు వెళ్లి అక్కడ నుంచి వస్తున్న దుర్గంధాన్ని చూసి భరించలేక వైద్యులను చడామడా కడిగేశారు. వార్డులను పరిశుభ్రంగా వుంచకుండా మీరేం చేస్తున్నారు అంటూ ఆగ్రహించారు. కమిటీ సభ్యుల తిట్లతో చెన్నయ్యకు రోషమొచ్చింది. 22వ తేది ఆయనే ఆసుపత్రిలోని పలు వార్డుల్లో కొత్త పరుపులు, దుప్పట్లు, దిండ్లు వేయించారు. పెద్దాసుపత్రిలో సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు ఉత్తభద్రయ్యలు కావడం వల్ల సిబ్బంది ఇష్టారాజ్యమయ్యింది.

**తెల్లి చెప్పిన శాసనసభా బడ్జెట్ అంచనాల కమిటీ**

# నెల్లూరులోనూ రెడ్‌లైట్ ఏరియాలు?

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కౌన్సిలింగ్‌లో బయటపడుతున్న ప్రాంతాలు

ముంబాయిలోని రెడ్‌లైట్ ప్రాంతమంటే వ్యభిచారానికి ప్రసిద్ధి. నెల్లూరు నగరంలో రెడ్‌లైట్ అంత విస్తృతంగా వ్యభిచారం విస్తరించకపోయినా చాప క్రింద నీరులా కొన్ని ప్రాంతాలు రెడ్‌లైట్‌ను స్ఫురణకు తెస్తున్నాయి. బాలాజీనగర్‌లోని కొన్ని అడ్డవీధులు, దర్గామిట్టలోని ఐదారు ప్రాంతాల్లో హైటెక్ వ్యభిచారం జోరుగా జరుగుతుంటే కనకమహల్ సెంటర్‌తోపాటు ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాల్లో లోటెక్ వ్యభిచారం జరుగుతుంది. ఈ మధ్య నెల్లూరు పెద్దాసుపత్రిలో పెట్టిన ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కౌన్సిలింగ్ సెంటర్‌కు వచ్చిన ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పైన పేర్కొన్న ప్రాంతాల పేర్లు చెబుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. కనకమహల్, బోసుబొమ్మ సెంటర్లలో సాయంత్రం 5.30 పైన రోడ్ల మీద బ్రోకర్లు, వ్యభిచారులు బేరాలు కుదుర్చుకుంటూ కనపడతారు. నక్కలోళ్ల సెంటర్‌కు ఎగువ రైలుపట్టాల ప్రక్కన రాత్రిపూట వ్యభిచారుల కదలికలు ఎక్కువగా వున్నాయి. ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కూడా రాత్రిపూట చీకటి కార్యకలాపాలకు బాగా ఉపయోగపడుతున్నట్లు విమర్శలు రేగుతున్నాయి. బుచ్చిరెడ్డిపాళెంలోనూ పాత తరహాలోనే పలు లాడ్జీలు వ్యభిచారానికి స్వర్గధామాలుగా



కనకమహల్ సెంటర్‌లో విటులతో బేరసారాలు.

మారాయి. ఉదయగిరి, వింజమూరు ప్రాంతీయులను ఎయిడ్స్ వ్యాధి ముప్పతిప్పలు పెడుతుంది. నెల్లూరు నగరంలో చోటా మోటా హోటళ్లతోపాటు పెద్ద హోటళ్లలోనూ వ్యభిచార కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయని తెలిసినా పోలీసులు స్పందించడమే లేదు. హెచ్ఐవి వున్న వ్యభిచారులు ఈ విషయం తమకు తెలిసినా మరో గత్యంతరం లేక ఈ వృత్తిలోనే వుంటూ జిల్లాలో పలువురికి ఎయిడ్స్‌ను అంటించేస్తున్నారు. ఇటీవల పోలీస్ సెలక్షన్లలో అన్ని పరీక్షలలో పాసైన ఇద్దరు యువకులు అంతిమంగా చేసిన వైద్య పరీక్షల్లో హెచ్ఐవి వుందని తేలి ఖిన్నులైపోయారు. ఎయిడ్స్ నిరోధానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న ప్రచారం తూతూమంత్రంగా వుంది. ఈ వ్యవహారంపై జాగు చేస్తూపోతే జిల్లాలో ఇప్పటికే కుప్పకూలిన, కూలుతున్న కుటుంబాల్లో ఎవరి కుటుంబం వున్నా ఆశ్చర్యపోనక్కరలేదు.

### పేపర్ బండిళ్ల దొంగలు దొరికారు!

సబ్బు బిళ్ల, కుక్క పిల్ల, అగ్గిపుల్ల కావేవీ కవితకు అనర్హమన్నట్లు ఈ దొంగలకు ఆ వస్తువు, ఈ వస్తువు అని తేడా లేదు. నగదు, నగలతోపాటు పేపర్ బండిల్స్‌ను సైతం పెద్దసంఖ్యలో దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న దొంగలు ఎట్టకేలకు నెల్లూరు క్రైం పోలీసులకు దొరికారు. బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన ఇంకొర్తి కోటీశ్వరరావు, గుత్తికొండ రాజా, చెన్నుశెట్టి సాయికృష్ణ, చిట్రగుంటకు చెందిన కొండలరావు, శ్రీకాళహస్తికి చెందిన ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థి హేమంత కుమార్‌లు పలు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు. ట్రంకురోడ్డులోగల ఆర్‌కె

కొరవ 14వ పేజీలో





## సిటీబస్సుల సిబ్బంది మారాలి!

### సుతిమెత్తగా చెప్పిన ఎస్పీ



సిటీబస్సుల సిబ్బంది అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ మల్లారెడ్డి.

టౌన్‌బస్సు డ్రైవర్లు, సిబ్బంది ట్రాఫిక్ రూల్సు పాటించాలి. బస్సులను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కాకుండా స్టాపింగుల్లో రోడ్డు ప్రక్కన నిలపాలని జిల్లా ఎస్పీ బి.మల్లారెడ్డి సూచించారు. కోమిట్ల యాజమాన్యం తమ సంస్థ నడిపే బస్సుల్లో పని చేసే డ్రైవర్లు, కండక్టర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సును విఆర్ హైస్కూలు మైదానంలో 28వ తేది నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ మాట్లాడుతూ టౌన్ బస్సులను ట్రాఫిక్ రూల్సు ప్రకారం నడపాలన్నారు. ప్రయాణీకులతో మర్యాదగా నడుచుకోవాలని, పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇదే చివరి హెచ్చరిక ఇకపై సదస్సులు వుండవు అన్నీ కఠిన చర్యలేనని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ పరిస్థితిని గమనించి మద్రాస్ బస్టాండ్ నుంచి అయ్యప్పగుడి వరకు రోడ్డును వెడల్పు చేస్తామని చెప్పారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ విజయకుమార్ మాట్లాడుతూ 67 బస్సులను కోమిట్ల సంస్థ నిర్వహించడం అభినందనీయమంటూ అవగాహన సదస్సులు చేపట్టిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోమిట్ల సంస్థల అధినేతలు సత్యనారాయణరెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు నరేంద్రరెడ్డి, భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.











# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం :: గ్రామీణాభివృద్ధిశాఖ
# జిల్లా నీటి యాజమాన్య సంస్థ :: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

## సహజ వనరుల అభివృద్ధి కొరకు ఈ సంస్థ అమలు చేయుచున్న పథకములు

### 1. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం

నైపుణ్యతలేని కూలీల వలసలను నిరోధించి వారి స్వంత గ్రామంలో సంవత్సరానికి కనీసం 100 రోజులు పని కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. కూలీపని చేయగలిగే వయోజనులందరు అర్హులు. ఆడ, మగ తేడా లేకుండా వేతనము సమానముగా చెల్లించడం జరుగుతుంది.

**ఈ ప్రయోజనం పొందుటకు సంప్రదించవలసిన స్థానిక అధికారి:** గ్రామ పంచాయితి కార్యదర్శి

మన జిల్లాలో 2007 ఏప్రెల్ నుంచి ప్రారంభమైన ఈ పథకంలో నవంబరు, 2008 వరకు 309336 కుటుంబాలలోని 5,51,767 మందికి 1,26,19,378 పని దినాలు కల్పించి రూ॥11,636.41 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

### 2. ఇందిర ప్రభ - సమగ్ర భూమి అభివృద్ధి పథకం

ప్రభుత్వంచే పేదలకు పంచబడి సాగులోనికి తీసుకొనిరాకుండా నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ భూములను పూర్తి స్థాయిలో అభివృద్ధిపరచుటకు అవసరమైన అన్ని చర్యలను లబ్ధిదారులతో చేయించి, అందుకు అయ్యే మొత్తమును పూర్తి సబ్సిడీగా ప్రభుత్వము ఏర్పాటు చేస్తుంది. 2004 అక్టోబరు నెల నుండి ప్రారంభం అయిన ఈ పథకంలో నవంబరు, 2008 వరకు రూ॥ 9.36 కోట్లు వెచ్చించి 163 బ్లాకుల యందు 10,950.37 ఎకరాలను బాగు చేయడం జరిగినది. మిగతా భూములు వివిధఅభివృద్ధి దశలలో ఉన్నాయి. ఇంకా 7,500 ఎకరాల భూముల అభివృద్ధి పనులు వివిధ దశలలో వున్నాయి.

**ఈ ప్రయోజనం పొందుటకు సంప్రదించవలసిన స్థానిక అధికారి:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి

### 3. సమగ్ర బంజరు భూముల అభివృద్ధి పథకం :

పూర్తి స్థాయిలో ఉత్పాదకత లేని భూములుగల ప్రాంతాలలోని నేల, నీరు, వృక్ష సంపద వృద్ధి పరచుట ప్రధాన ఉద్దేశ్యము.

ఐ.డబ్ల్యు.డి.పి.-I నుంచి IV పథకముల ద్వారా 88 వాటర్‌షెడ్లు పూర్తి చేయడమైనది. ఇందులో రూ॥ 1832.41 లక్షలతో 43,237 హెక్టార్ల బంజరు భూమిని అభివృద్ధిపరచుట లక్ష్యం కాగా 41,595 హెక్టార్ల బంజరు భూమిని రూ॥ 1692.33 లక్షల వ్యయంతో అభివృద్ధి పరచడమైనది.

ప్రస్తుతము ఐ.డబ్ల్యు.డి.పి - V నుండి X పథకముల ద్వారా 72 వాటర్‌షెడ్లకు సంబందించిన పనులు జరుగుచున్నవి. 36,000 హెక్టార్ల బంజరు భూమిని అభివృద్ధి పరచుటకుగాను రూ॥2160 లక్షల ఆర్థిక లక్ష్యము కాగా, ఇప్పటివరకు ఈ పథకము క్రింద 14,171 హెక్టార్ల బంజరు భూమిని రూ॥887.97 లక్షల వ్యయంతో అభివృద్ధిపరచుట జరిగినది.

**ఈ ప్రయోజనం పొందుటకు సంప్రదించవలసిన స్థానిక అధికారి:**
మండల పరిషత్ అభివృద్ధి అధికారి

**యం. రామచంద్ర**
పథక సంచాలకుడు
జిల్లా నీటి యాజమాన్య సంస్థ
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

**శ్రీ కె.రాంగోపాల్** ఐ.ఎ.ఎస్.,
కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.



# ఉత్తరక్రియలు

నైనం చిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావక:|
న చైనం క్లేదయన్త్యాపో, న శోషయతి మారుత:||
(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడప లేదు, గాలి ఎండబెట్టనూలేదు.)



## శ్రీమతి అనపల్లి అన్నపూర్ణమ్మ

**W/o లేట్ అనపల్లి వెంకురెడ్డి**

**మరణం : 24-12-2008**

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకొంటాం.
దివి నుంచి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ....
మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. అశ్రునయనాలతో...

కుమారుడు : అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి
కోడలు : సులోచన
మనవళ్లు : రమేష్ కుమార్‌రెడ్డి, కమలేష్ కుమార్ రెడ్డి

**పెద్దకర్మ :** 03-01-2009 తేది శనివారం ఉదయం 10-00 గంటలకు శాంతినగర్, కోవూరులోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

# చక్కెరవ్యాధికి చక్కని పరిష్కారం ఇన్సులిన్!

నేడు డయాబిటిస్ మరియు గుండెజబ్బులు నాణానికి రెండు వైపులుగా వుంటూ, సమాంతరంగా ఆరోగ్య సమస్యల్ని జటిలం చేస్తున్నాయి. గుండె జబ్బులు, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి దీర్ఘకాలిక సమస్యలకు ఈ చక్కెర వ్యాధి ఒక (foundation). ప్రారంభదశలోనే మనం కొన్ని ప్రాధమికాంశాలకు ప్రాధాన్యతనిస్తే ఈ నాలుగు సమస్యలను సులభంగా జయించవచ్చును.

డయాబిటిస్ ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాలంటే కేవలం వైద్యుని మీద లేదా వారు ఉపయోగించే ఖరీదైన మందుల మీద ఆధారపడకూడదు. నిత్యం 40 నిమిషాల వ్యాయామం, పొగత్రాగటం ఖచ్చితంగా నిలిపివేయడం, సోమరితనానికి దూరంగా వుండటం అధిక బరువు వున్నట్లయితే పది శాతం బరువు తగ్గించుకోవడం, నడుము చుట్టుకొలత పురుషులు 90 సెంటీమీటర్లు, స్త్రీలు 80 సెంటీమీటర్ల కన్నా తక్కువగా వుంచడం, ప్రతిరోజు తీసుకొనే ఆహారంలో ఉప్పు ఆరు గ్రాములు మించకుండా చూసుకోవడం, BPని 130/80 దాటకుండా ఉంచుకోవాలి.

ప్రారంభంలో డయాబిటిస్, BP, కొలెస్ట్రాల్, గుండెజబ్బులు ఏ లక్షణాలు లేకుండా నిశ్శబ్దంగా మానవ దేహంలో తమ చెడు ప్రక్రియలను నిశ్శబ్దంగా చేసుకొంటూ, ఒక దశాబ్దకాలం ఆరోగ్య, నాడీమండల, రక్తప్రసరణ వ్యవస్థను కొంతమేరకు దెబ్బతీసిన తర్వాత ప్రమాద ఘంటికలను మ్రోగించి అటు పేషెంట్లను ఇటు వైద్యులను జాగ్రత్త పరుస్తాయి.

ఈ సమస్యల నుంచి అధిగమించాలన్న తపన మనందరిలోను నేడు స్పష్టంగా కనిపిస్తుంది. కొన్ని చిన్న ఆరోగ్యపరమైన అంశాలను మనం శ్రద్ధగా పాటిస్తే ఉదాహరణకు తగినంతగా పోషక విలువలు కల్గిన తొమ్మిది ఆహారపదార్థాలను తీసుకోవడం, రక్తంలో చక్కెర శాతం పరకడపున 110, తిన్న తరువాత 180 మిల్లీగ్రాములు దాటకుండా వుండటం, చెడ్డ కొవ్వు శాతాన్ని 160 మిల్లీగ్రాములు, గడచిన మూడు మాసాల సగటు షుగర్ శాతం (Glycated haemo globin) ఆరు శాతం, వంటివి ప్రధానంగా అదుపులో వుంచుకొన్నట్లయితే ఈ సమస్యలనుండి మన ఆరోగ్య గమనాన్ని ఒక మామూలు మనిషి మాదిరిగానే తీర్చవచ్చు.

మన షుగర్ పేషెంట్లలో దాదాపు 70 నుండి 80 శాతం వరకు రక్తంలోని చక్కెర శాతాన్ని నియంత్రించేందుకు, యాంటీ డయాబిటిస్ మాత్రల మీదనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. (Anti Daibetic tablets) ఈ మాత్రల వల్ల దీర్ఘకాలంలో కొన్ని చెడుదోషాలను మనం గమనించగలము. అనాదిగా వస్తున్న డయానిల్, యూగ్లూకాన్ వంటి మాత్రల వలన తరచుగా రక్తంలోని చక్కెర నిల్వలు, సాధారణ స్థాయి కన్నా 80 మిల్లీగ్రాములకు తక్కువగా పడిపోయి, లో షుగర్ లేదా హైపోగ్లైసిమియా (Hypoglycemia) లాంటి ప్రమాద స్థితికి చేరడం, కొంత బరువు పెరగడం మనం చూస్తున్నాం. నూతనంగా మార్కెట్‌లో రంగప్రవేశం



డాక్టర్ ఐ.అనిల్‌కుమార్‌రెడ్డి
డయాబెటాలజిస్ట్

చేసి ఎంత ప్రభావాన్ని సంతరించుకొన్న గ్లిటజోన్స్ (Glitazones) వాడుతున్న వారు లివర్ ఫంక్షన్ టెస్ట్ (liver function tests) వంటివి ఖచ్చితంగా, మూడు నెలల కొకసారి చేసుకోవలెను. ఎందువలన అంటే ఈ మాత్రలు వాడుతున్న వారిలో కాలేయం ప్రేరేపితం కాబడి కొన్ని చెడు పదార్థములు (Enzymes) రక్తంలో పెరగటం అని కాలేయాన్ని గుండెను దెబ్బతీసే ప్రమాదం కూడాలేకపోలేదు. ఈ మాత్రలు వాడేవారు ఆరు నుండి పది కేజీల బరువు పెరుగుతారు, శరీరానికి నీరు ఎక్కువగా చేరుతుంది.

కొన్ని ప్రత్యేకసమయాలలో డయాబిటిస్ ఉన్నవారు ఖచ్చితంగా ఈ షుగర్ మాత్రలను నిలిపివేయాలి. మూత్రపిండాలలోని యూరియా (Urea), క్రియాటిన్ (Creatinine) వంటివి మామూలు పరిమాణంకు హెచ్చుగా వున్నప్పుడు షుగర్ మాత్రల జోలికి పోరాదు. అలాగే సాధారణంగా ప్రజలలో కనిపించే వసిరికలు, కామెర్లు, క్షయ, తీవ్ర రక్తస్రావం, గుండెపోటు, స్త్రీలు గర్భం ధరించినప్పుడు మూత్రాశయంలో ఇన్ఫెక్షన్స్ (Urinary infections) కంటి రెటీనా శుక్లం సమస్యలు తలెత్తినప్పుడు, (Diabetic Retinopathy) చెవుల నుండి చీము కారడం, కాళ్లకు మానని గాయాలు మరియు పుండ్లు ఏర్పడినప్పుడు పక్షవాతం ఎంత మంచి ఆహారం తీసుకొన్నా బరువు తగ్గడం, నీరసించి పోవడం వంటి పరిస్థితులలో పేషెంట్లందరూ షుగర్ మాత్రలు ఖచ్చితంగా నిలిపివేసి ఈ ప్రమాదకర పరిస్థితుల నుండి కుదుటపడే వరకు ఇన్సులిన్ ఇంజక్షను (Insulin) వాడటం శ్రేయస్కరం. చాలా మంది వ్యక్తులు మొండిగా షుగర్ మాత్రలనే వాడుతూ సమస్యలను జటిలం చేసుకొంటూ, ప్రాణాపాయ పరిస్థితికి లోనవుతున్నారు.

చక్కెర వ్యాధికి చక్కని పరిష్కారం ఇన్సులిన్ అని వైద్యులు పదే పదే చెప్తున్నప్పటికీ నేటికీ సమాజంలో ఈ ఇన్సులిన్ (Insulin) లేదా షుగర్ సూదులపై ఇంకా సదభిప్రాయం ఏర్పడలేదు. అభివృద్ధి చెందిన దేశాలు, పాశ్చాత్య దేశాలలో ఈ ఇన్సులిన్ ఉపయోగం, వినియోగం భారీగా పెరిగినప్పటికీ మనదేశంలో పూర్తిస్థాయిలో ఈ సంజీవని లాంటి ఇన్సులిన్‌ను ప్రజలు ఆదరించటం లేదు.

షుగర్ డాక్టర్ల బలవంతం మీద, లేదా ఆపదకరసమయాల్లో కొంత కాలం వాడి నిలిపి వేయడం మనకు కనిపిస్తుంది. ఈ సూదులు వాడటం వంటివి మంచిది కాదు. అన్న అనుమానం, అపోహ, నేటికీ ప్రజలలో ప్రగాఢంగా నాటుకొని పోయింది.

మధుమేహమున్న వారిలో ఎవరైతే ఇన్సులిన్ సూదులను క్రమంగా వాడుకుంటారో వారే ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవించగలరు. చివరగా, గడచిన 20 సంవత్సరాలుగా 40వేల మంది షుగర్ వ్యాధి పేషెంట్లకు చికిత్స చేసి వారి బాధలను అర్థం చేసుకొని నెల్లూరు జిల్లా ప్రజలందరికీ ఈ వ్యాధిపై కొంత అనుభవం, అవగాహన ఏర్పడాలన్న సదుద్దేశ్యంతో రాసినదే ఈ చిన్ని వ్యాసం. ఏ డాక్టరు వద్దకు వెళ్లిన, ఏ మందులు వాడుతున్నా ప్రాధమికంగా ఎవరైతే మధుమేహవ్యాధిని అర్థం చేసుకుంటారో వారే చివరకు విజయవంతంగా, ఆరోగ్యంగా జీవించగలరు.


# ఉత్తరక్రియలు



మమతానురాగాల అమృతమూర్తి, మానవతా విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి, ప్రేమానురాగాలు పంచి మాకు మార్గదర్శకులుగా నిలచిన శ్రీ **దేవిరెడ్డి సాయికుమార్‌రెడ్డి** గారు తేది 18-12-2008 గురువారం స్వర్గస్తులైనారు. వారి పవిత్రఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**: పెద్దకర్మ :**

తేది **03-01-2009** శనివారం 16/1884, మిలినీయం సబ్‌స్టేషన్ ఎదురుగా, మినిబైపాస్‌రోడ్డు, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరులోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

**శ్రీ దేవిరెడ్డి సాయికుమార్‌రెడ్డి**

జననం 05-12-1947

మరణం 18-12-2008

వదిన
దేవిరెడ్డి ప్రమీలమ్మ

అన్న కుమారులు
దేవిరెడ్డి సత్యకుమార్‌రెడ్డి
దేవిరెడ్డి చైతన్య కుమార్‌రెడ్డి
దేవిరెడ్డి శ్రీకర్‌రెడ్డి

# ప్రతిభకు పట్టాభిషేకం



వెనుకబడిన కులాల ఐక్యతకు నారుపోసి

వెనుకబడిన కులాల సఖ్యతకు నీరుపోసి

జనాభాలో 70శాతం ఉన్న బి.సి కులాల ఉద్యమాలకు ఊపిరిపోసి

బి.సి. కులాల సామాజిక, రాజకీయ హక్కుల పోరుకు కృషి చేసి

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి నాయకత్వ

స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి, వెనుక బడిన కులాల శక్తి

**ఉడతా వెంకట్రావ్ యాదవ్**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా ఎంపికైన శుభసందర్భంగా

శుభాకాంక్షలు. బి.సి. కులాల ఆకాంక్షలకు,

ఆశలకు ప్రతి రూపమైన **వెంకట్రావ్** మరెన్నో ఉన్నత

పదవులను అలంకరించాలని,బడుగు, బలహీన,

అణగారిన వెనుకబడిన వర్గాలలో చైతన్యానికి మరెన్నో

ఉద్యమాలు చేయాలని కోరుకొంటున్నాను.

**శ్రీ ఉడతా వెంకట్రావ్ యాదవ్**
పిసిసి సహాయ కార్యదర్శి,నెల్లూరు.



**మధు**

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.